జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



నిజామాబాద్

మంగళవారం, అక్టోబరు 1, 2024 | 4 పేజీలు

దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ..

## సబ్ కలెక్టర్‌కు వికాస్‌కు సన్మానం



**బోధన్ రూరల్, ప్రజాజ్యోతి,సెప్టెంబర్ 30 :** దళిత ఐక్య వేదిక నాయకుల ఆద్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యా సాగర్,గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్,బెంజర్ గంగారాం రామకృష్ణ,రేకం దాస్, బాలరాజు, ఉప్పల రామకృష్ణ,నాగురావ్, మహేందర్, నాంపల్లి, రాజు, తదితరులు ఉన్నారు.

## వృద్ధుల కోసం మోపాల్‌లో వైద్యశిబిరం

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ ఫోరం విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సహకారంతో




2లో

21 రకాల బతుకమ్మ

## ఆకృతులతో పండుగ ..

నిర్వహించిన లండన్ కిడ్స్ యాజమాన్యం

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ నగరంలోని న్యాల్కల్ రోడ్డులో గల లండన్ కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మౌనిక మెహెర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు తెలిసే విధంగా 21రకాల ఆకృతులతో విభిన్నంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించామని తెలిపారు. అన్నపూర్ణ, రమ్య విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై దిశానిర్దేశం
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు




**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ పనితీరులో స్పష్టమైన మార్పు తెస్తామని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి సోమవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, విద్య, వైద్యం తదితర శాఖలపై సమీక్షలో సమగ్ర చర్చ జరిపారు. జిల్లాలో 71 వేల రైతు కుటుంబాలకు రూ. 626 కోట్ల రుణమాఫీ జరిగిందని కలెక్టర్ వివరించారు. పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ జరుగలేదని, ఈ విషయమై ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరిస్తూ నివేదికలు పంపామని అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి జూపల్లి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ, ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు. అర్హులైన రైతులందరికీ తప్పనిసరిగా రూ. 2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ జరుగనందున, అలాంటి రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యి సాంకేతిక ఇబ్బందులను అధిగమించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టతతో ఉన్నారని మంత్రి వెల్లడించారు. కాగా, జిల్లాలో ఈసారి అధిక విస్తీర్ణంలో వరి పంట సాగు చేస్తున్నందున అందుకు అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన చోట సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ప్రతి కేంద్రంలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా అకాల వర్షాలు కురిస్తే ధాన్యం నిల్వలు తడిసిపోకుండా సరిపడా టార్పాలిన్లు సమకూర్చాలని సూచించారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, గత సీజన్లో జిల్లాలో 435 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగగా, ఈసారి 505 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తామని, ఈ మేరకు అన్ని విధాలుగా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా అవసరమైతే ఇతర శాఖల సిబ్బందికి సైతం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శిక్షణ ఇచ్చి వారి సేవలు వినియోగించుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు. ధాన్యాన్ని నిలువ చేసేందుకు వీలుగా అవసరమైన మేర గిడ్డంగులను గుర్తించాలన్నారు.విద్యాశాఖపై చర్చ సందర్భంగా, మంత్రి మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో వసతులను మెరుగుపర్చి నాణ్యమైన విద్యా బోధన జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రవేశాలను గణనీయంగా మెరుగుపడేలా ప్రతిఒక్కరు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. తరగతి గదులు, శానిటేషన్, టాయిలెట్స్, నీటి వసతి, ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు వంటి కనీస సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలకు ఆంగ్ల, తెలుగు దినపత్రికలు అందేలా చర్యలు తీసుకోవాలని, డిక్షనరీని సమకూర్చాలని తద్వారా విద్యార్థుల్లో సామర్థ్యం పెంపొందేందుకు – మిగతా 2లో

# మోపాల్‌లో వైద్యశిబిరం

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో:**
ప్రపంచం వృద్ధుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ , సీనియర్ సిటిజన్స్ ఫోరం విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సహకారంతో సోమవారం మోపాల్ మండల కేంద్రంలో మనోరమ హాస్పిటల్స్ వారు వృద్ధుల కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి ప్రారంభిస్తూ వృద్ధుల పట్ల సమాజం చిన్నచూపు చూడటం సరైనది కాదని,వృద్ధులకు ప్రభుత్వం అనేక హక్కులు ప్రభుత్వం కల్పించిందని వారసులు అర్థం చేసుకొని వారి సంక్షేమం చూడాలన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు మాట్లాడుతూ వృద్ధుల అనుభవాన్ని వినియోగించుకున్న వారు అభివృద్ధి పథంలోకి వెళ్తారని ఇక్కడ వైద్యశిబిరం ఎంతో సంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు సీనియర్ సిటిజన్స్ ఫోరం రాజా గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల శత వివక్షత ఉండకూడదని నిత్యం వారితో ఆయన అన్నారు. పెన్షనర్ యూనియన్ నాయకులు మదన్మోహన్ ప్రసాద్ రావు వీడిసి నాయకులు జనార్ధన్, గోవర్ధన్, నవీన్ రెడ్డ ,దమ్మడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. మనోరమ ఆసుపత్రి డాక్టర్లు శరన్ రాజేష్, శివాని, నేహా వైద్య సిబ్బంది పాల్గొన్నారు ఈసీజీ, పంపావా 2డి ఎకో, గుండె సంబంధిత టెస్టులు ఉచితంగా చేశారు. మందులు కూడా ఉచితంగా ఇచ్చారు. దాదాపుగా 250 మంది పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)



ఇవి దోహదపడతాయని మంత్రి జూపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేం దుకు వీలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ బడులలో నిపుణులు, విషయం పరిజ్ఞానం కలిగిన అధ్యాపకులు ఉంటారని, పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేలా అంకిత భావంతో బోధన విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. సమర్ధవంతంగా విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు అవార్డులు అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ కు సూచించారు. కాగా, పాఠశాలల రేషనలైజేషన్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని డీఈఓను ఆదేశించారు. వైద్య రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధులలో కనీసం సగభాగం నిధులను విద్యా, వైద్య రంగాలకు వెచ్చించాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. డెంగ్యూ, విష జ్వరాలు, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, అధికారులు కూడా ప్రజలకు జవాబుదారిగా ఉంటూ సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతీ పైసా ప్రజల కష్టార్జితం అయినందున, నిధులు వృధా కాకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. గత పాలకులు లెక్కకు మిక్కిలి అప్పులు చేసిన ఫలితంగా ప్రభుత్వ ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అర్హులైన వారందరికీ రైతు భరోసా అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తాం

నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీకి అనుబంధంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన గురించి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా గ్రంథాలయంలో ఉద్యోగ శిక్షణార్థులకు భోజన వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశానికి ముందు మంత్రి జూపల్లి నిజామాబాద్ నగరంలో రూ. 6 కోట్లతో నిజామాబాద్ నుంచి నర్సీ రోడ్ మరమ్మతులు, రూ. 4.50 కోట్లతో నిజామాబాద్ – వర్ని రోడ్ మరమ్మతు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆర్మూర్ నవనాథ్ సిద్ధులగుట్టను దర్శించుకుని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయేందర్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

– వీడ్కోలు కార్యక్రమంలో అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**



నిజామాబాద్ జిల్లా రెవెన్యూ శాఖలో తహశీల్దార్ క్యాడర్ లో పదవీ విరమణ చేసిన కలెక్టరేట్ కార్యాలయ ఈ–సెక్షన్ పర్యవేక్షకుడు విజయేందర్ రెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయం అని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కొనియాడారు. విజయేందర్ రెడ్డి సోమవారం పదవీ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. రెవెన్యూ శాఖ ఉద్యోగిగా విధుల్లో చేరిన విజయేందర్ రెడ్డి ఎలాంటి రిమార్క్స్ లేకుండా సర్వీస్ ను పూర్తి చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని కలెక్టర్ అభినందించారు. సీ.సీ గా సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించడంతో పాటు ఎలాంటి బాధ్యతలు అప్పగించినా సమర్ధవంతంగా నిర్వర్తించారని అన్నారు. కాగా, విజయేందర్ రెడ్డి సేవలను భవిష్యత్తులో కూడా వినియోగించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టరేట్‌లో సుదీర్ఘ కాలం పాటు వివిధ హోదాలలో ఆయన అందించిన సేవలను సహచర అధికారులు, సిబ్బంది సైతం కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి విజయేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# రుణమాఫీ రాని రైతులకు వెంటనే చేయాలి

బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు హన్మాండ్లు



**ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి :**
నవీపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సమావేశం ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు ఆద్యక్షతన సోమవారం 62 వ మహజన సభను నిర్వహించారు. ఈ మహజన సభలో మొదటగా సంఘ సీఈవో రమేష్ మాట్లాడుతూ సంఘ ఆర్థిక లావాదేవీలు,జమ ఖర్చు , ఎరువుల క్రయ – విక్రయాల మొదలగు అంశాలను చదివి వినిపించారు. 2023 – 2024 వార్షిక లావాదేవీలు? ఏప్రిల్ నుండి సేప్టేంబర్ వరకు జమ ఖర్చులు?వ్యాపార ఖాతా?లాభనష్టాల ఖాతా చదివి వినిపించారు. ఈ మహజన సభలో రైతులు కోన్ని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అర్హులై ఉండి రుణమాపి రాని రైతులకు వేంటనే రుణమాపి వచ్చేలా చూడాలని, రెండు లక్షల పై ఉన్న రుణాలకు ప్రభుత్వం ఎదో ఒక పరిష్కారం చెప్పాలని ఈ సభ ద్వారా జిల్లా కలెక్టర్ కి తీర్మానం పంపాలని రైతులు కోరారు. ఏదైతె ప్రభుత్వం వడ్లకు 500 బోనస్ ఇస్తా అంటుందో ఆ బోనస్ అన్ని రకాల సన్నరకాల వడ్లకు ఇవ్వాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి మహాజన సభలో సంఘ అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు కిందిఅంశాలు అమోదించి తీర్మానించారు.రైతులకు ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా చేయాలని, సాంకేతిక ఇతర కారణలవల్ల రుణమాపి విడుదల కాని రైతులకు తదుపరి విడుదల చేసేటటువంటి మాఫీ లో అర్హులైన రైతులందరికి కుడా రుణమాపి వచ్చేలా?చూడాలాని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతు తీర్మానించనైనాది.ప్రభుత్వం చెప్పిన విధంగా అన్ని రకాల సన్నా వడ్లకి 500/– బోనస్ ఇవ్వాలని తిర్మానించనైనాది. అలాగే సంఘము లో రుణమాఫీ అయిన 485మంది రైతులకు 2 కోట్ల రుపాయలకు పై చిలుకు రూపాయల కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖాజా ఆశమెద్దిన్?పాలకవర్గ సభ్యులు ఆంజాగౌడ్ ,విజయ్,ప్రదిప్ రావు,బాలు చందర్, మనోహర్ రావు?నవిన్ రావు,సంపూర్ణ,సంఘ సీఈవో రమేష్, నవీపేట్ ఎన్డీసీసీబీబ్యాంకు మేనేజర్,పిల్డ్ ఆపిసర్,సిబ్బంది, వివిద గ్రామల రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, గంజాయి రవాణా...

# కల్తీ కల్లుపై ఉక్కుపాదం

– మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి – మోర్తాడ్, భీంగల్, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ల నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు



**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, భీమ్ గల్, ఆర్మూర్ లలో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భవనాలను జిల్లా ఇంచార్జి మంత్రి అయిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎక్సైజ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి జూపల్లికి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గడిచిన ఐదేళ్ల వ్యవధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎంతమందికి శిక్షలు ఖరారయ్యాయి, స్థానికంగా గంజాయి సాగు జరుగుతోందా, మాదకద్రవ్యాల రవాణా తదితర అంశాల గురించి ఎక్సైజ్ అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి పల్లెలో గంజాయి, ఆల్ప్రాజోలం, గుడుంబా వంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఆనవాళ్లు లేకుండా ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశించారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటి తనిఖీ కోసం హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందాలను పంపిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రత్యేక బృందాల తనిఖీల్లో ఎక్కడైన గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు పట్టుబడితే, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. అక్రమ మద్యం, గంజాయి నియంత్రణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రజలు మద్యానికి బానిసై వేలాది కుటుంబాలు ఆగమైనాయని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార మద్యం షాపులను ప్రోత్సహించారని, వేలాదిగా బెల్టు షాపులు వెలిశాయని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తమ ప్రభుత్వం అక్రమ మద్యం, గంజాయి, కల్తీ కల్లు నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. బాల్కొండ నియోజకవర్గంలో పకడ్బందీగా అక్రమ మద్యం, గంజాయి రవాణాను అరికట్టారని ఎక్సైజ్ అధికారుల పనితీరును మంత్రి అభినందించారు. మంత్రి వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ముత్యాల సునీల్ రెడ్డి, వినయ్ కుమార్, తదితరులున్నారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ



**ప్రజాజ్యోతి , నిజామాబాద్ సిటీ:**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో బతుకమ్మను తెలంగాణ రంగుల పూల పండుగగా జరుపు కుంటారని ఫ్యూచర్ లైన్ పాఠశాల అకాడమీక్ ఇంచార్జీ లత అన్నారు. తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆర్య నగర్లో గల ఫ్యూచర్ లైన్ స్కూల్లో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అకాడమీక్ ఇంచార్జీ లత మాట్లాడుతూ దసరా పండుగకు రెండు రోజులు ముందు సద్దుల బతుకమ్మ గా ఆచరిస్తారన్నారు. వారం రోజులపాటు రంగుల పూల పండుగను మహిళలు, చిన్నారులు ఆనందోత్సాల మధ్య ప్రతిరోజు సాయంత్రం ఈ ఆర్భాటంలో నిమగ్నమై ఉంటారని తెలిపారు. ఇక చివరి రోజు రంగుల పూల బతుకమ్మను నీటిలో వదలడం ఆనవాయితీగా వస్తున్న ఆచారంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో శ్రీ లత, గౌతమి, సంధ్య, జమున, సుమలత, గౌతమి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరల్డ్ స్మిత్ అవార్డు అందుకున్న ఘంటే నగేష్

**బోధన్ రూరల్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 30 :**
బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రానికి చెందిన ఘంటే నగేష్ వరల్డ్ స్మిత్, ఫోటో గ్రఫీ అవార్డులు అందుకున్నారు.ఆదివారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కవి ఏషియన్ లిటరరీ సొసైటీ 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవ వేడుకలలో కవితల పోటీలలో విజేతలకు వరల్డ్ స్మిత్ అవార్డులు, బహుమతులు,సర్టిఫికెట్లు అందించారు.ఈ సందర్భంగా సాలూర మండల కేంద్రానికి చెందిన ఘంటే వీరప్ప కుమారుడు నగేష్ ది ప్రిన్సెస్ ఇన్ నేచర్ అనే కవితతో పాటు ఫోటోగ్రఫీ పోటీ కోసం ఆకాశ మేఘాల నుండి తీయబడిన ఫోటోకు వరల్డ్ స్మిత్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఏసియన్ లిటరరీ సొసైటీ వ్యవస్థాపకులు మనోజ్ కృష్ణన్,రచయిత,మాజీ కార్యదర్శి డా.అమరేంద్ర ఖతువా,సూఫీ గాయని, ఢిల్లీ దర్బార్ సహ వ్యవస్థాపకురాలు మిస్ వుసత్ ఇక్బాల్ ఖాన్, డా.సుభాష్ చంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు అవార్డు గ్రహీత నగేష్ సంతోషం వ్యక్తం చేస్తూ తెలిపారు.




## అక్టోబర్ 14 వరకు డీజేల నిషేధం

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ క్రైమ్:**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా డీజేలు, హై సౌండ్ సిస్టమ్, స్పీకర్ల వాడకాన్ని నిషేధించినట్లు సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ నెల సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 14 వరకు నిబంధనలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమావేశాలు ర్యాలీలు నిర్వహించిన పోలీసుల అనుమతి తప్ప నిసరిని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

## సన్న దొడ్డు రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలి




**బోధన్ ప్రతినిధి, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):**
సన్న దొడ్డు రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని సొసైటీ చైర్మన్ మీర్జా ఇమ్రాన్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని నీలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు రైతులు పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మీర్జా ఇమ్రాన్ మాట్లాడుతూ రైతులందరికీ రుణ మాఫీ చెయ్యాలని అందుకు ఎలాంటి షరతులు లేని రుణ మాఫీ చెయ్యాలని తెలిపారు. అలాగే ప్రతి గింజ అనగా సన్న దొడ్డు రకాల ధాన్యానికి బోనస్ 500 ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలని కోరారు. అనంతరం సొసైటీ లాభ నష్టాలపై చర్చించారు. సొసైటీ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ రాఘవేందర్, సలీం బెగ్ రాఘవా చారి, రఘు, రాందాస్, రైతులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎంఈవోకి సన్మానం



**బోధన్ ప్రతినిధి , సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహించిన గణేష్ రావు ఈ మధ్యనే పదవి విరమణ పొందిన నేపథ్యంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ రావు గారు మన మండలానికి 20 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించడం మన అదృష్టమని అలాగే ఏంఈవోగా గణేష్ రావు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సేవలందించారు అని ఆయన సేవలు అమోఘమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, పిఆర్టియు మండలధ్యక్షుడు సోమలింగం గౌడ్ కృష్ణ, ప్రభాకర్, రాధ, విలేజ్ కమిటీ సభ్యులు లింగం యాదవ్ గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.




### దేవాలయాల్లో అన్యమత ఉద్యోగులను

# వెంటనే తొలగించాలి

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో నిరసన

**ప్రజాజ్యోతి,నిజామాబాద్ బ్యూరో :**

హిందూ దేవాలయాపై ప్రభుత్వ పెత్తనం పోవాలని విశ్వహిందూ పరిషత్ ఉత్తర తెలంగాణ ప్రాంత విభాగ్ రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా సోమవారం నగరంలోని ధర్నా చౌక్లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మికవేత్తలతో ధార్మిక పరిషత్లను ఏర్పాటు చేసి ఆలయాల వ్యవస్థను నిర్వహించేలా చూడాలన్నారు. ప్రధానంగా దేవాలయాల్లో అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలన్నారు. దేవాదాయ శాఖను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రసాదం తయారీకి ఉపయోగిస్తున్న వస్తువులపై ప్రభుత్వం అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించాలన్నారు. అనంతరం వీహెచ్పీ ప్రతినిధి పిట్ల కృష్ణ మహరాజ్, ప్రవీణ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, బజరంగ్ దళ్, హిందూ వాహిని ప్రతినిధులు, హిందూ ధార్మిక పరిషత్ నాయకులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 30 :**




రైతు రుణమాఫీ ప్రతి ఒక్కరికి వర్తింపజేయాలని సాలూరు సహకార సంఘం మహాజనసభలో రైతులు తీర్మానం చేశారు.వచ్చే వేసంగి పంట సాగులో రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలన్నారు.సోమవారం సాలుర సహకార సంఘు సర్వసభ్య సమావేశం అల్లే జనార్దన్ అధ్యక్షతన జరిగింది.ప్రతి పంటకు రైతు భరోసా అందజెయాలని ప్రభుత్వం అందిస్తానన్న 500 రూపాయల బోనస్ అందించాలని కోరారు రైతు రుణ మాఫీ,రైతులందరికీ అమలు చేయాలని తీర్మానించారు.సమావేశంలో కార్యనిర్వహణ అధికారి ఉమాకంత్,వార్షిక నివేదికను చదివి వినిపించారు. సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చైనామాంజా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

నగరంలోని 2వ టౌన్ పరిధిలో చైనామాంజా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రెండో టౌన్ ఎస్సై యాసిర్ ఆరాఫత్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం నగరంలోని పెద్ద బజార్లో చైనామాంజా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్కే షాపులో తనిఖీ చేయగా రూ.1,09,000 విలువ గల చైనామాంజా లభ్యమైంది. దీంతో అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




### పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసి .

# రూ. 500 బోనస్ ఇవ్వండి

### అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్




**ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి:**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్తాయిలో రెండు లక్షల రూపాయలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేసి, అన్నిరకాల పంటలకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అర్సపల్లిలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో భూమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తానన్న నేపథ్యంలో అది కూడా సన్నాళ్లకే వర్తింపచేస్తామని చెప్పడంతో రైతులు అధిక సంఖ్యలో సన్నాలు వేశారని పంటకూడా చేతికి వస్తుందని ప్రభుత్వం వెంటనే బోనస్ ప్రకటించి మద్దతు ధరతో కలిపి రైతుల ఖాతాలో క్వింటలకు 500 రూపాయలు బోనస్ వేయాలని భూమయ్య అన్నారు. ఈ జిల్లాలో కోతలు ప్రారంభమవుతున్నాయి కానీ ప్రభుత్వం ఎప్పటిలాగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీనామేశాలు లెక్కపెడుతుంది. కోతలు ప్రారంభమైన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారన్నారు. భోధన్ ప్రాంతాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారస్తులు పచ్చి వడ్లనే కొనేదుకు వస్తున్నారని వారు అన్నారు.ప్రభుత్వం ఎనిమీది నెలల పాలనలో రైతులకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయలేదని వరన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో రెండు లక్షలు రుణ మాఫీ అమలు చేసి రాబోయే రబీ సీజన్ లో రైతులకు కొత్త రుణాలు అందించాలని వారన్నారు.దీనితోపాటు ఖరీఫ్ సీజన్లో చివరి దశకు చేరి పంట చేతికి వస్తున్న కూడా నేటికీ రైతుకు రైతు భరోసాను ఇవ్వలేదు ఎకరానికి 7500 ఇస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా హామీపై రైతులకు అనుమానం కలుగుతుందని వారన్నారు.ఇప్పటికైనా రైతు భరోసా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాయకవాడి నర్సయ్య,ఉపాధ్యక్షులు టి. కృష్ణ గౌడ్,బి. సాయిలు నాయకులు గోపాల్ , ఎన్.లక్ష్మణ్ , తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**ప్రజాజ్యోతి, నవీపేట:**

మండల కేంద్రం ప్రధాన రహదారిలో ఎలాంటి అనుమతులు లేకుండా రెంజల్ మండలం నుండి నిజామాబాద్‌కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను ఆదివారం అర్ధరాత్రి నవీపేట్ పోలీసులు పట్టుకున్నారు. రెంజల్ మండలం పేపర్ మిల్ గ్రామానికి చెందిన ముజామిల్ అనే వ్యక్తికి చెందిన ఇసుక టిప్పర్ ఎలాంటి అనుమతులు లేకుండా నిజామాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో నవీపేట్ మండల కేంద్రంలో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించారు.

